# ఉద్యమాన్ని మలుపుతిప్పిన 'సిద్దిపేట గర్జన'

## ఆగస్టు 27 తరువాయి..

### మలిదశ తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు, వైద్యుల పాత్ర

- మలిదశ ఉద్యమం ప్రారంభంలో ఉద్యోగులు, విద్యార్థులు, అధ్యాపకులు కీలక పాత్ర పోషించారు. 2009 నుంచి జరిగిన తుది దశ ఉద్యమంలో న్యాయవాదులు, వైద్యులు కూడా భారీగా పాల్గొని తమ వంతు పాత్రను పోషించారు.
- ఉద్యమకాలంలో జేఏసీల నిర్మాణాల్లో భాగంగా న్యాయవాదుల ఐ.కా.సని ఎం.రాజేందర్‌రెడ్డి, పులిగారి గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఏర్పరిచారు. కేసీఆర్ దీక్షను అడ్డుకొని ప్రభుత్వం అరెస్టు చేసినప్పుడు ఆయనకు సంఘీభావం తెలుపుతూ న్యాయవాదులు రంగారెడ్డి జిల్లా కోర్టులో డిసెంబర్ 9 వరకు దీక్షలు చేశారు. డిసెంబర్ 23 ప్రకటనతో మరొకసారి రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు చేశారు.
- 2010, జనవరి 5న న్యాయవాదులు తెలంగాణ సరిహద్దులోని రహదారులపై తెలంగాణేతర డ్రైవర్లకు వీసాలు జారీ చేశారు.
- 2010, జనవరి 20న న్యాయవాదులు తెలంగాణ బిల్లుని పెట్టాలని కోరుతూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టారు.
- శ్రీకృష్ణ కమిటీ నియామకంతో తెలంగాణలో వెల్లువెత్తిన నిరసనల్లో న్యాయవాదులు కూడా భాగమయ్యారు. 2010, ఫిబ్రవరి 22న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 2000 మంది న్యాయవాదులు ధర్నా చేశారు. ఆ తర్వాత పార్లమెంటును ముట్టడించేందుకు ప్రయత్నించి లాఠీ దెబ్బలపాలయ్యారు. ఈ సంఘటన జాతీయ స్థాయిలో తెలంగాణ అంశానికి ప్రచారం కల్పించింది.
- తెలంగాణ న్యాయవాదులు న్యాయవ్యవస్థలోని వివక్షకు వ్యతిరేకంగా ఆందోళన చేశారు. అనేక సార్లు న్యాయస్థానాలను బహిష్కరించారు. న్యాయ వ్యవస్థలోని వివక్షను వివరిస్తూ శ్రీకృష్ణ కమిటీకి ఒక నివేదికను అందజేశారు.
- తెలంగాణ జేఏసీ నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో న్యాయవాదులు పాల్గొని ఉద్యమాన్ని బలపరిచారు. 2011, మార్చిలో న్యాయవాది గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి 'తెలంగాణ న్యాయ సంగ్రామం' అనే ఉద్యమ గీతాల సీడీని వెలువరించారు. తెలంగాణ ఏర్పాటును కోరుతూ దేవేందర్‌రెడ్డి అనే న్యాయవాది ఆత్మ బలిదానం చేసుకోవడం సంచలనం సృష్టించింది.
- తెలంగాణ న్యాయవాదులు ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తలపెట్టిన విద్యార్థి గర్జన సభకు పోలీసులు అనుమతి నిరాకరించినప్పుడు న్యాయవాదుల కృషి వల్లనే ఆ సభకు షరతులతో కూడిన అనుమతి లభించింది. ఉద్యమకారులను, విద్యార్థులను అక్రమ కేసుల నుంచి బయటపడేందుకు ఉచిత బెయిల్ పిటిషన్లు వేశారు. ఎందరో ఉద్యమకారులకు ఉచిత న్యాయ సాయం చేశారు.

### వైద్యుల పాత్ర

- మలిదశ ఉద్యమంలో ముఖ్యంగా 2009 తర్వాత వైద్యులు కూడా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. డాక్టర్ బూర నర్సయ్య, సురేశ్‌చంద్ర, విజయ్‌భాస్కర్ తదితరులు 'డాక్టర్స్ ఆఫ్ తెలంగాణ' పేరుతో సమీకృతమయ్యారు.



- జేఏసీ రూపొందించిన అనేక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యమ గమనంలో ప్రభుత్వ దమనకాండ వల్ల గాయాల పాలైన వారికి అనేక సందర్భాల్లో ఉచిత వైద్య సేవలు అందించారు. జేఏసీ పిలుపునందుకొని రైల్‌రోకో కార్యక్రమాల్లో భాగంగా బీబీనగర్ పట్టాలపై రెండు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.
- డాక్టర్స్ ఆఫ్ తెలంగాణ తరపున కొందరు వైద్యులు 10 జిల్లాల్లో 10 కార్లతో చేసిన పర్యటనకు విశేష స్పందన లభించింది. 2013, మే19న వికారాబాద్‌లో వైద్యుల శంఖారావం సభ జరిగింది. కోదండరాం ముఖ్య అతిథిగా వచ్చి తెలంగాణ బిల్లు తేవాలని, ఉద్యమకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.
- వైద్య విద్యార్థులు కూడా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2010, జనవరి 22న ఓయూ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థి గర్జన విజయవంతంగా నిర్వహించారు. 2013లో కాకతీయ మెడికల్ కాలేజీలో విద్యార్థులు సభను నిర్వహించి తెలంగాణను డిమాండ్ చేశారు. ఐ.కా.స నిర్వహించిన అన్ని ఆందోళనల్లో వైద్య విద్యార్థులు కూడా చురుగ్గా పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమంలో ప్రవాస భారతీయుల కృషి

- 1990వ దశకంలో సమాచార సాంకేతిక విప్లవం కారణంగా ఎందరో తెలుగువారు అమెరికా తదితర దేశాల్లో ఉపాధి అవకాశాలను పొందారు. దీనివల్ల సీమాంధ్రులే ఎక్కువగా లాభపడినప్పటికీ కొందరు తెలంగాణ యువకులు కూడా అవకాశాలు పొందారు. అప్పటికే తెలంగాణకు చెందిన వృత్తి నిపుణులు, శ్రామికులు కూడా విదేశాల్లో స్థిరపడ్డారు.
- ఎక్కడో దూరంగా నివసిస్తున్న తెలంగాణ బిడ్డలకు కూడా తెలంగాణ సమస్యల పట్ల ఆందోళన ఉంటూనే వచ్చింది. ఈ నేపథ్యంలో జయశంకర్ తదితరుల స్ఫూర్తితో మధు కె.రెడ్డి 'తెలంగాణ డాట్ ఆర్గ్' ద్వారా తెలంగాణ సమస్యలపై ప్రచారం కల్పించాడు. ఆయన మరికొందరు మిత్రులతో కలిసి 1999లో 'తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం'ను స్థాపించాడు. క్రమంగా అమెరికాలోని 35 నగరాల్లో ఈ సంస్థకు శాఖలు ఏర్పడ్డాయి.
- తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం వారు 1999, 2004, 2009 ఎన్నికల సందర్భంగా తెలంగాణలో తెలంగాణను బలపరిచే వారినే గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. తెలంగాణ సమస్యలపై దినపత్రికల్లో భారీ వ్యాపార ప్రకటనలు ఇచ్చారు. అలాగే లక్షల సంఖ్యలో లఘు పుస్తకాలను పంపిణీ చేశారు. తెలంగాణ ఉద్యమంపై విష ప్రచారం చేస్తూ పరకాల ప్రభాకర్ 'తెలంగాణ నూటొక్క అబద్ధాలు' గ్రంథాన్ని ప్రచురించినప్పుడు కొంతం దిలీప్ ఆ గ్రంథాన్ని ఖండిస్తూ రచించిన 'A Rebuttal to Vishalandras Gobels Propaganda' ప్రచురించారు.
- అమెరికాలో అమెరికా తెలుగు అసోసియేషన్ వారు కూడా ఉద్యమానికి సహకరించారు. 2000 సంవత్సరంలో అమెరికా తెలుగు అసోసియేషన్ వారు జయశంకర్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా 'తెలంగాణ బ్యాంక్వెట్ నైట్' పేరుతో జరిగిన సమావేశంలో జయశంకర్ తెలంగాణపై చేసిన ప్రసంగంతో స్ఫూర్తి పొందిన ఎన్నారైలు అమెరికాలోని 15 నగరాల్లో జయశంకర్ ప్రసంగాలను ఏర్పాటు చేశారు.
- 2007లో ఏర్పడిన తెలంగాణ ఎన్నారై అసోసియేషన్ వివిధ రంగాల్లో నిష్ణాతులైన తెలంగాణ వారికి పురస్కారాలను అందిస్తూ వచ్చారు. ఈ సంస్థవారు సకల జనుల సమ్మెకు మద్దతుగా 2011, అక్టోబర్ 15న వాషింగ్టన్ డీసీలో నిర్వహించిన తెలంగాణ కవాతు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది.

### తెలంగాణ ఉద్యమంలో సంఘటిత–అసంఘటిత కార్మికుల పాత్ర

- ఏపీ పాలనలో కార్మికులు ఎన్నో ఇక్కట్లకు గురయ్యారు. నిజాం కాలం నాటి పారిశ్రామిక సంస్థలను మూసివేయడంతో ఎందరో కార్మికులు ఉపాధిని కోల్పోయారు. మరోపక్క సరళీకృత ఆర్థిక విధానాల వల్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అనేక సంస్థలను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వాలు కుట్రలు పన్నాయి.
- ఈ నేపథ్యంలోనే కార్మికులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ జీవితాలకు భద్రత లభిస్తుందని భావించారు. అందువల్లనే సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొన్నారు.
- సంఘటిత రంగంలోని సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్, మున్సిపల్ కార్మికులు ఉద్యమ గమనంలోని అనేక సందర్భాల్లో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ ఐ.కా.స పిలుపునందుకొని 2011, ఫిబ్రవరిలో మొదలైన సహాయ నిరాకరణోద్యమంలో వీరు కీలక పాత్ర పోషించారు. 2011, మార్చి 10న జరిగిన మిలియన్ మార్చ్‌లో కూడా సింగరేణి, ఆర్టీసీ కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
- 2011, సెప్టెంబర్‌లో మొదలైన సకల జనుల సమ్మె విజయవంతం అవడంలో ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్ కార్మికుల పాత్ర ఉంది. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ సింగరేణి కార్మికులు 35 రోజులు చేసిన సమ్మె వల్ల రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయి ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. అలాగే ఆర్టీసీ కార్మికులు నిర్వహించిన 27 రోజుల సమ్మె వల్ల రవాణా రంగం స్తంభించిపోయింది.
- పాలక వర్గాల ఆర్థిక విధానాల వల్ల సరైన ఉపాధి అవకాశాలు లేని ఎందరో తెలంగాణ యువకులు అసంఘటిత రంగంలో మగ్గిపోయారు. బీడీ కార్మికులు, ఆటోరిక్షా డ్రైవర్లు, హోటల్ కార్మికులు, పేపర్ బాయ్‌లు తదితరులు ఎన్నో రకాల ఉపాధి అవకాశాలను వెతుక్కున్నారు.
- ఉద్యమకారుల కృషి వల్ల తెలంగాణ 'ధూం–ధాం' కార్యక్రమాల వల్ల వీరిలో ఉద్యమ స్పృహ పెరిగింది. అందువల్లనే తెలంగాణ ఐ.కా.స నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో వీరంతా పాల్గొని విజయవంతం చేశారు.
- 2010, మే 23న 'తెలంగాణ ప్రైవేటు సెక్టార్ ఎంప్లాయీస్ జేఏసీ' సుందరయ్య విజ్ఞాన మందిరంలో తెలంగాణ రాష్ట్ర సాధన సదస్సును నిర్వహించింది. అలాగే 2012, జూలై 19న 'భూమి పుత్రుల' పాదయాత్రను నిర్వహించి తెలంగాణలో అన్ని ఉద్యోగాల్లో తెలంగాణ వారికే అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసింది.
- 2009 తర్వాత తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నిజమైన ప్రజా ఉద్యమంగా మారడంలో కార్మికుల పాత్ర కీలకమైందని చెప్పవచ్చు.

గ్రూప్–1 ప్రత్యేకం
'తెలంగాణ చరిత్ర'

### మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర

- 1969 ఉద్యమానికి వెన్నెముకగా నిలిచిన ఉద్యోగులు నిరంతరాయంగా తెలంగాణ ఉద్యోగాలను స్థానికేతరులు కొల్లగొట్టడాన్ని వ్యతిరేకిస్తూనే వచ్చారు. 1996 నుంచి తలెత్తిన మలిదశ ఉద్యమంలో ఉద్యోగులు సహజంగానే కీలకపాత్ర పోషించారు.
- 2001లో ఏర్పడిన తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆందోళన ఫలితంగానే గిర్‌గ్లానీ కమిషన్ నియమించబడింది. 2002లో గిర్‌గ్లానీ కమిషన్ ప్రాథమిక నివేదికలో రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన జరిగిన తీరు వివరించడంతో తెలంగాణ ఉద్యోగులు ఆ ఉత్తర్వుల అమలు కోసం ఆందోళన చేశారు. ఫలితంగానే ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల్లోని APPSC నియామకాల్లో నాన్‌లోకల్ కోటాను ఓపెన్ కోటాగా పరిగణిస్తూ జీవో 124 జారీ చేసింది.
- 2004లో గిర్‌గ్లానీ కమిషన్ పూర్తి నివేదిక వెలువడ్డాక ఉద్యోగులు 610 జీవో అమలు కోసం పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో 2006లో ఉద్యోగుల ఐ.కా.స ఏర్పడింది. 2009లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఫ్రీ జోన్ తీర్పునకు వ్యతిరేకంగా ఉద్యోగులు ఆందోళనలు చేపట్టారు.
- ఉద్యోగుల జేఏసీ, టీఎన్జీవో భవనం నుంచి గన్‌పార్కు వరకు అక్టోబర్ 12న భారీ ర్యాలీ నిర్వహించింది. నవంబర్ 21న సిద్దిపేటలో భారీ ఉద్యోగుల గర్జన సభ నిర్వహించింది. లక్షలాది ఉద్యోగులు ఈ సభలో పాల్గొన్నారు. ఈ సభలో పాల్గొన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విధంగా ఉద్యోగులు ప్రారంభించిన ఫ్రీ జోన్ వ్యతిరేక ఆందోళన మళ్లీ రాష్ట్ర సాధన ఉద్యమ దిశగా కీలక మలుపు తీసుకుంది.
- తెలంగాణ ఉద్యమంలో వివిధ శాఖల్లోని ఉద్యోగులు జేఏసీలుగా ఏర్పడి పొలిటికల్ జేఏసీ పిలుపునందుకొని రకరకాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 2011 నుంచి నడిచిన సహాయ నిరాకరణ ఉద్యమం, సకల జనుల సమ్మె వంటి కార్యక్రమాల్లో ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉందని చెప్పవచ్చు.

ప్రకాశ్,
ఏమర్స్ విల్
హైదరాబాద్



విద్య, ఉద్యోగ సమాచారం

### యూనియన్ బ్యాంక్‌లో...

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 500
- పోస్టులు: అప్రెంటిస్
- వీటిలో తెలంగాణలో 42, ఏపీలో 50 ఖాళీలు ఉన్నాయి.
- అర్హతలు: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 17
- వెబ్‌సైట్: https://www.unionbankofindia.co.in

### కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో...

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 8
- పోస్టులు: ప్రాజెక్ట్ ఆఫీసర్
- విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 27
- వెబ్‌సైట్: www.cochinshipyard.in

### సీపెట్‌లో...

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, లైబ్రేరియన్, అసిస్టెంట్ ప్లేస్‌మెంట్ కన్సల్టెంట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 9
- వెబ్‌సైట్: https://www.cipet.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్–1 : తెలంగాణ చరిత్ర, ఉద్యమ చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# మెడికల్ డివైసెస్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ని ఏ సంస్థ ప్రారంభించింది?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ ఎఫైర్స్

## ఆగస్టు 25 తరువాయి..

5. ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) రాజీవ్ గుప్తా 2) రోహిత్ బజాజ్
3) సత్యనారాయణ గోయల్
4) అనిష్క గుప్తా

6. 15వ అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డుల కమిటీ ద్వారా 2024కి ఉత్తమ వ్యవసాయ రాష్ట్ర అవార్డుని గెలుచుకున్నది?
1) మహారాష్ట్ర 2) తమిళనాడు
3) పంజాబ్ 4) ఉత్తరప్రదేశ్

7. దీర్ఘకాలిక వ్యాధుల అవగాహన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?
1) జూలై 8 2) జూలై 9
3) జూలై 10 4) జూలై 11

8. 2024, జూన్ కోసం ఐసీసీ పురుషుల, మహిళల ప్లేయర్ ఆఫ్ ది మంత్‌ను గెలుచుకున్న వారు?
1) హార్దిక్ పాండ్యా, స్మృతి మందాన
2) రవీంద్ర జడేజా, స్మృతి మందాన
3) జస్ప్రీత్ బుమ్రా, స్మృతి మందాన
4) విరాట్ కోహ్లీ, జెమిమా రోడ్రిగ్స్


9. గ్లోబల్ ఎనర్జీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?
1) జూలై 9 2) జూలై 10
3) జూలై 11 4) జూలై 12

10. రాజస్థాన్ ఎన్ని సంవత్సరాల పాటు రోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్‌ను ఆమోదించిన మొదటి రాష్ట్రంగా అవతరించింది?
1) 15 ఏళ్లు 2) 10 ఏళ్లు
3) 20 ఏళ్లు 4) 5 ఏళ్లు

11. 16వ ఆర్థిక సంఘం 5 మంది సభ్యులతో కూడిన సలహా మండలిని ఏర్పాటు చేసింది. దాని చైర్మన్ ఎవరు?
1) అరవింద్ పన్‌గరియా
2) పూనం గుప్తా
3) సిద్దార్థ మొహంతి
4) నీనా సింగ్

12. కెంజా లెలీ ప్రపంచంలోనే మొదటి మిస్ ఏఐగా పేరు పొందింది. ఆమె ఏ దేశానికి చెందింది?
1) మెక్సికో 2) మొరాకో
3) బెల్జియం 4) జర్మనీ

13. యూరోపియన్ స్పేస్ ఏరియన్–6 రాకెట్‌ను ప్రవేశపెట్టింది. ఈఎస్‌ఏ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) ఫ్రాన్స్ 2) స్పెయిన్



3) రష్యా 4) బ్రిటన్

14. బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం ఏ ఎడిషన్‌లో భారతి పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి ఓం బిర్లా నాయకత్వం వహిస్తారు?
1) 10 2) 11 3) 9 4) 12

15. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత జట్టుకు ఏ కంపెనీ ప్రధాన స్పాన్సర్‌గా ఉంది?
1) టాటా గ్రూప్ 2) అదాని గ్రూప్
3) కాగ్నిజంట్ 4) ఇన్ఫోసిస్

| జవాబులు | | | |
|---|---|---|---|
| 5.3 | 6.1 | 7.3 | 8.3 |
| 9.2 | 10.2 | 11.2 | 12.2 |
| 13.1 | 14.1 | 15.2 | |

1. న్యూఢిల్లీలో వాణిజ్యంపై జరిగిన 9వ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో భారతదేశం ఏ దేశంతో సేంద్రీయ ఉత్పత్తుల కోసం పరస్పర గుర్తింపు ఒప్పందంపై సంతకం చేసింది?
1) తైవాన్ 2) రష్యా
3) ఇండోనేషియా 4) నేపాల్

2. రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగే 10వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరంకు భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం ఎవరు నాయకత్వం వహిస్తారు?
1) పీసీ మోదీ
2) శంభు శరన్ పటేల్
3) అంజనీ కుమార్ 4) ఓం బిర్లా

3. రాష్ట్రంలోని పశ్చిమ బెంగాల్ విశ్వవిద్యాలయాల్లో వైస్ చాన్స్‌లర్ నియామకం కోసం సుప్రీంకోర్టు నియమించిన సెర్చ్ అండ్ సెలక్షన్ కమిటీకి చైర్మన్ ఎవరు?
1) షరద్ అరవింద్ బాబ్డే
2) డీ వై చంద్రచూడ్
3) ఉదయ్ లలిత్
4) ఎన్ వీ రమణ

4. నీతి ఆయోగ్ మంజూరులో రాష్ట్రంలోని మొదటి ప్లాంట్ క్లినిక్, సాయిల్ టెస్టింగ్ ల్యాబొరేటరీ పంజాబ్‌లోని ఏ జిల్లాలో స్థాపించారు?
1) అమృత్‌సర్ 2) మొగా
3) లుధియానా 4) పాటియాలా

5. జాతీయ చేపల రైతు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?
1) జూలై 9 2) జూలై 10
3) జూలై 11 4) జూలై 12

6. 2024లో పారిస్ డైమండ్ లీగ్‌లో 3000 మీటర్ల స్టీపుల్ చేజ్‌లో నూతన జాతీయ రికార్డ్‌ను సాధించిన క్రీడాకారుడు ?
1) Amos Serem
2) Avinash Sable
3) Abrham Sime
4) Conseslus Kipruto

7. రష్యాలోని ఏ రెండు నగరాల్లో కాన్సులేట్లను భారతదేశం ప్రారంభించనుంది?
1) Kazan and Yekaterinburg
2) Saint Petersburg and Vlasivostok
3) Samara and Moscow
4) Kazan and Moscow

8. ఫిలిప్పీన్స్‌తో పాటు ఏ దేశం పరస్పర యాక్సెస్ ఒప్పందంపై సంతకం చేయడంతో తమ రక్షణ సంబంధాలను పెంచుకున్నాయి?
1) ఉక్రెయిన్ 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) జర్మనీ

9. మెడికల్ డివైసెస్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ని ఏ సంస్థ ప్రారంభించింది?
1) World Health Organisation
2) World Bank
3) UNICEF 4) UNDP

10. కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌కు హాజరైన ఐదవ పూర్తి సభ్య దేశంగా ఏ దేశం అవతరించింది?
1) శ్రీలంక 2) బంగ్లాదేశ్
3) ఇటలీ 4) ఇరాన్

11. గత 41 ఏళ్లలో ఏ దేశాన్ని సందర్శించిన తొలి ప్రధానిగా మోదీ నిలిచారు?
1) పోర్చుగల్ 2) హంగేరీ
3) ఆస్ట్రేలియా 4) ఆస్ట్రియా

12. ప్రపంచంలోని మొదటి వాయిస్ అసిస్టెంట్ 'మోషి' ని ఏ దేశానికి చెందిన ఏఐ కంపెనీ ప్రారంభించింది?
1) జపాన్ 2) రష్యా
3) యూఎస్ఏ 4) ఫ్రాన్స్

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.1 | 2.4 | 3.3 | 4.2 |
| 5.2 | 6.2 | 7.1 | 8.2 |
| 9.1 | 10.2 | 11.4 | 12.4 |

1. గ్రామీణ ప్రాంతాల్లోని సంస్థలు, అంకురాల కోసం ఎన్ని కోట్ల రూపాయలతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తున్నట్లు నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ తెలిపింది?
1) రూ.450 2) రూ.550
3) రూ.650 4) రూ.750

2. రామచంద్ర పౌడల్ ఏ దేశ అధ్యక్షుడు?
1) బంగ్లాదేశ్ 2) అఫ్గానిస్థాన్
3) నేపాల్ 4) ఫ్రాన్స్

3. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ విధంగా మారుస్తుంది?
1) చంద్రన్న వైద్య సేవా ట్రస్ట్
2) ఆంధ్రప్రదేశ్ వైద్య సేవా ట్రస్ట్
3) అంబేద్కర్ వైద్య సేవా ట్రస్ట్
4) ఎన్టీరామారావు మెడికల్ సర్వీసెస్ ట్రస్ట్

4. తొలి భారతీయ మహిళా ఈటీవో రోమితా ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) ఒడిశా 2) ఛత్తీస్‌గఢ్
3) మహారాష్ట్ర 4) కర్ణాటక

5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిగా ఎవరు నియమితులయ్యారు?
1) కృష్ణతేజ 2) హిమాన్షు
3) వివేక్ యాదవ్ 4) అరుణ్ కుమార్

6. జూన్ 25న ప్రతి సంవత్సరం రాజ్యాంగ హత్యా దినంగా నిర్వహించాలని కేంద్ర హోంశాఖ ఏ తేదీన గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది?
1) 2024, జూలై 9
2) 2024, జూలై 10
3) 2024, జూలై 11
4) 2024, జూలై 12

7. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఏ రోజున అత్యవసర పరిస్థితిని విధించారు?
1) జూన్ 1 2) జూన్ 15
3) జూన్ 25 4) జూన్ 30

8. గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ అవార్డుని ఏ దేశం ప్రదానం చేస్తుంది?
1) పోర్చుగల్ 2) స్పెయిన్
3) ఇటలీ 4) జపాన్

9. గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ అవార్డు ప్రైజ్ మనీ ఎంత?
1) రూ. 6 కోట్లు 2) రూ. 7 కోట్లు
3) రూ. 8 కోట్లు 4) రూ. 9 కోట్లు

10. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్యం ప్రకృతి వ్యవసాయానికి కింది ఏ సంవత్సరంలో UNEP అవార్డు లభించింది?
1) 2015 2) 2016
3) 2012 4) 2018

11. సుస్థిరాభివృద్ధి లక్ష్య సూచిక – 2024లో తెలంగాణ ఎన్నో స్థానంలో నిలిచింది?
1) 9 2) 10
3) 11 4) 12

12. సుస్థిరాభివృద్ధి లక్ష్య సూచీలో 2024లో తొలి స్థానంలో నిలిచిన రాష్ట్రం?
1) తమిళనాడు 2) తెలంగాణ
3) ఉత్తరాఖండ్ 4) గోవా

13. 2054 నాటికి భారతదేశ జనాభా ఎన్ని కోట్లకు చేరనుంది?(సుమారుగా)
1) 150 కోట్లు 2) 160 కోట్లు
3) 170 కోట్లు 4) 180 కోట్లు

14. ఏ దేశంలో ఒక వీధికి భారతీయ మూలాలు కలిగిన డాక్టర్ జార్జ్ మాథ్యూ పేరు పెట్టారు?
1) రష్యా 2) అబుదాబి
3) అమెరికా 4) బ్రిటన్

15. సుస్థిరాభివృద్ధి లక్ష్య సూచిక 2024 కేంద్ర పాలిత ప్రాంతాల్లో తొలిస్థానంలో నిలిచింది?
1) చండీగఢ్ 2) ఢిల్లీ
3) అండమాన్, నికోబార్ ఐలాండ్స్
4) పుదుచ్చేరి

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.4 | 2.3 | 3.4 | 4.3 |
| 5.3 | 6.4 | 7.3 | 8.1 |
| 9.4 | 10.2 | 11.1 | 12.1 |
| 13. 3 | 14. 2 | 15.4 | |

1. ఇటీవల ఏ కంపెనీ 5 ఏళ్ల గ్రీన్ లోన్ ద్వారా 31.96 బిలియన్ జపనీస్ యెన్‌ను సేకరించింది, డ్యూయిష్ బ్యాంక్ గిఫ్ట్ సిటీ బ్రాంచ్ నుంచి లావాదేవీ నిర్వహించింది?
1) పారిజాత్ ఇండస్ట్రీస్
2) రిలయన్స్ ఇండస్ట్రీస్
3) ఆర్ఈసీ లిమిటెడ్ 4) అదానీ గ్రూప్

2. 2వ రోజు BIMSTEC విదేశాంగ మంత్రుల సమావేశం ఏ నగరంలో ప్రారంభమవుతుంది?
1) పంజాబ్ 2) గుజరాత్
3) ముంబయి 4) న్యూఢిల్లీ

3. 2024, జూలైలో ఏ బ్యాంక్ తన ఆరవ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్ జారీ ద్వారా 7.36 శాతం కూపన్ రేట్‌తో రూ.10,000 కోట్లను సేకరించింది?
1) ఎస్‌బీఐ
2) పంజాబ్ నేషనల్ బ్యాంక్
3) యూకో బ్యాంక్
4) ఇండియన్ బ్యాంక్

4. 2024, జూలైలో పెరుగుతున్న సైబర్ మోసాలకు ప్రతిస్పందనగా ఏ బ్యాంక్ తన ఇంటర్నెట్ బ్యాంకింగ్ సిస్టం, మొబైల్ బ్యాంకింగ్ సిస్టంలో కొత్త సెక్యూరిటీ ఫీచర్, సేఫ్టీ రింగ్‌ను ప్రారంభించింది?
1) ఎస్‌బీఐ
2) పంజాబ్ నేషనల్ బ్యాంక్
3) యూకో బ్యాంక్
4) ఇండియన్ బ్యాంక్

5. అగ్రికల్చర్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌లో ఏ కంపెనీ ప్రతిష్ఠాత్మక సీఎస్ఆర్ లీడర్‌షిప్ అవార్డు 2024ను అందుకుంది?
1) పారిజాత్ ఇండస్ట్రీస్
2) రిలయన్స్ ఇండస్ట్రీస్
3) టాటా స్టీల్
4) ఎల్ అండ్ టీ

6. పారిస్ ఒలింపిక్స్ 2024కి వెళ్లిన భారత బృందానికి అధికారిక పాదరక్షల భాగస్వామిగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌తో ఏ పాదరక్షల సంస్థ భాగస్వామ్యం కుదుర్చుకుంది?
1) Adidas 2) Puma
3) Nike 4) Reebok

7. ప్రతిష్ఠాత్మక అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డులు 2024లో ఉద్యానవన రంగంలో ఉత్తమ రాష్ట్రంగా ఏ రాష్ట్రం ఎంపికైంది?
1) అరుణాచల్ ప్రదేశ్ 2) అసోం
3) నాగాలాండ్ 4) త్రిపుర

8. న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్, డిజిటల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
1) చిత్ర త్రిపాఠి
2) అంజనా ఓం కశ్యప్
3) అర్నాబ్ గోస్వామి
4) రజత్ శర్మ

9. టాటా పవర్ నేతృత్వంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు గత 3–4 ఏళ్లలో ఏ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల విస్తరణ, నెట్‌వర్క్ అప్‌గ్రేడ్‌ల విస్తరణ, నెట్‌వర్క్ అప్‌గ్రేడ్‌ల కోసం రూ. 4,245 కోట్లు పెట్టుబడి పెట్టాయి?
1) కేరళ 2) ఒడిశా
3) తమిళనాడు 4) ఆంధ్ర ప్రదేశ్

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.3 | 2.4 | 3.1 | 4.2 |
| 5.1 | 6.2 | 7.3 | 8.4 |
| 9.2 | | | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

